Namasthe Telangana Dt 27/10/17



హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను శ్రీధరన్‌కు వివరిస్తున్న ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

# మెట్రో సిద్ధం కావడం సంతోషంగా ఉన్నది

## అభినందించిన మెట్రో శ్రీధరన్

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధం కావడం సంతోషంగా ఉన్నదని మెట్రోమ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఈ శ్రీధరన్ పేర్కొన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ మెట్రోరైల్ భవన్‌కు రాగా, ఎండీ ఎన్వీఎస్ రెడ్డి స్వాగతం పలికారు. తర్వాత వారిద్దరూ ప్రాజెక్టు పనులపై చర్చించారు. అనేక సవాళ్లతో కూడిన మెట్రో పనులను ఎలా కొనసాగిస్తున్నామో ఎన్వీఎస్ రెడ్డి వివరించారు. అనంతరం శ్రీధరన్ మాట్లాడుతూ.. ఎన్వీఎస్ రెడ్డి కొంకణ్ రైల్వేలో యువ అధికారిగా పనిచేసి మెట్రోరైలు కారిడార్ల డీపీఆర్‌లు తయారు చేసే స్థాయి నుంచి భారీ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేసే స్థాయికి ఎదుగడం గొప్ప విషయమని అభినందించారు. ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తశుద్ధి, అంకితభావం, వ్యూహాత్మకంగా వ్యవహరించి అనేక సున్నిత అంశాలను పరిష్కరించామని, ప్రాజెక్టుకు బాటలు వేశామన్నారు. 1980 ప్రాంతంలో శ్రీధరన్ ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడిందన్నారు.